# ఆడబిడ్డల సంక్షేమానికి కృషి

- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు
- బతుకమ్మ చీరల పంపిణీ, అభివృద్ధి పనులు ప్రారంభం

మంచిర్యాలఏసీసీ : చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

పీఏసీఎస్ భవనానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 4 : ఆడబిడ్డల సంక్షేమానికి తెలంగాణ సర్కారు కృషి చేస్తున్నదని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ఎన్టీఆర్‌నగర్‌లో పాత కలక్టరేట్‌లో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, దసరా పండుగ కనుకగా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారని తెలిపారు. బతుకమ్మ చీరలను పంపిణీ చేయడంతో చేనేత కార్మికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ

గోదాం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, పలువురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**రైతులకు అండగా బీఆర్ఎస్ సర్కారు**

లక్షెట్టిపేట, అక్టోబర్ 4 : బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా రైతుల ప్రభుత్వమని రైతు క్షేమం కోరే ప్రభుత్వమని ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. పట్టణ మార్కెట్ యార్డులో గోదాం నిర్మాణానికి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ ప్రజలు పడ్డ కష్టాలను గుర్తు చేసుకుంటే కన్నీరు కారుతుందన్నారు. ఏది కొనాలన్నా క్యూ కట్టి ఎండలో నిలబడేవాళ్లమని కరెంటు ఎప్పుడు వస్తదా అని పొలం గట్ల వద్ద రైతులు నిద్రపోయే రోజులున్నాయని గుర్తు చేశారు. స్వరాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ నేతృత్వంలో కరెంటు కష్టాలను తొలగించారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, ధాన్యం విక్రయంలో దళారీ వ్యవస్థ లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ధాన్యం నిల్వ చేసేందుకు లక్షలాది రూపాయలు వెచ్చించి గిడ్డంగులను ఏర్పాటు చేశారని తెలిపారు. దండేపల్లి మండలం లింగాపూర్‌లో గిడ్డంగులు ఏర్పాటు చేశామని మొన్నటికి మొన్న మండలం వెంకట్రావుపేటలో కూడా మంచి వసతులతో గిడ్డంగులు నిర్మించి ప్రారంభించారని తెలిపారు. లక్షెట్టిపేట మార్కెట్ యార్డులో కూడా మార్క్‌ఫెడ్ నిధులు రూ.60 లక్షలతో రైతుల సౌకర్యార్థం గోదాం నిర్మిస్తున్నట్లు తెలిపారు. రైతులకు అండగా నిలుస్తున్న కేసీఆర్ మళ్లీ సీఎంగా చేసేందుకు బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, జడ్పీటీసీ ముత్తె సత్తయ్య కౌన్సిలర్లు చాతరాజు రాజన్న, సురేశ్ నాయక్, మెట్టు కల్యాణిరాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేతిరెడ్డి సంధ్యా జగన్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, నాయకులు పెట్టెం తిరుపతి, గోల్కొండ సత్తయ్య, దొంత నర్సయ్య, దమ్మ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**సహకార సంఘం భవనానికి భూమి పూజ**

మంచిర్యాల అర్బన్/గర్మిళ్ల అక్టోబర్ 4 : జిల్లా కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంతో పాటు గోదాముల నిర్మాణానికి బుధవారం మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, డీసీసీబీ డైరెక్టర్ ఎర్రం తిరుపతి, సహకార సంఘం డైరెక్టర్లు బుద్ధార్థి అశోక్, చుంచు పోచయ్య, గునిగంటి భూమయ్య, రావుల లలిత, కొయ్యల కొమురయ్య, పేరం సునీత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవీందర్ రావు, సెక్రటరీ పెంట సత్యనారాయణ, కార్యూరి చంద్రమౌళి, రవీందర్ రావు, మంతెన గట్టయ్య, వెంకట సాయి, రాజమణి, మైనార్టీ అధ్యక్షుడు అంజద్ ఖాన్, సహకార సంఘం సిబ్బంది సుధాకర్, బాకం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం కృషి**

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 4: ప్రజల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే దివాకర్‌రావు పేర్కొన్నారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 11, 15, 22, 23 వార్డుల్లో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా వార్డుల్లో ప్రజలను కలిసి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తుంటే, ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేకనే ఆరోపణలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇటీవల నస్పూర్ మున్సిపాలిటీకి రూ.40 కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలంతా అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, బండి పద్మ, మర్రి మొగిలి, జబీన్‌హైమద్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్‌కుమార్, నాయకులు డీకొండ అన్నయ్య, గర్శె రామస్వామి, మేడం తిరుపతి, గర్శె భీమయ్య, కాటం రాజు, జాడి భానుచందర్, అడ్లకొండ రవి, ముక్కెర వెంకటేశ్, పెరుమాళ్ల జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్ : మున్సిపల్ ఆఫీస్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

శ్రీరాంపూర్, అక్టోబర్ 4 : తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నస్పూర్ బహిరంగ సభలో ఇచ్చిన హామీ మేరకు విడుదల అయిన 25 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ మున్సిపల్ వార్డులు 3, 4, 5, 6, 16, 17 వార్డులు ఆర్కే 6కాలనీ, ఆర్కే 6 గుడిసెల్లో సిమెంట్ రోడ్లు, మురగు కాలువల నిర్మాణాలకు ఎమ్మెల్యే దివాకర్‌రావు, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్‌తో కలిసి శంకు స్థాపన చేసారు. అలాగే 17వ వార్డు ఆర్కే 6 గుడిసెల్లో నిర్మించిన ఓపెన్ జిమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్ మేకల దాసులతో కలిసి ఎమ్మెల్యే ఓపెన్ జిమ్‌లో వ్యాయామం చేశారు. ప్రజలు కేసీఆర్‌పై విశ్వాసం ఉంచి తిరిగి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వంగ తిరుపతి, పంబాల గంగాఎర్రయ్య, బెడిక లక్ష్మి, బొతు లక్ష్మి, మేకల దాసు, పూదరి కుమార్, చీడం మహేశ్, నాయకులు కాటం రాజు అక్కెపెల్లి రాజన్న, మల్లేశం, రఫీఖ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ : 17వ వార్డులో ఓపెన్ జిమ్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**అధునాతన హంగులతో మున్సిపల్ ఆఫీస్ నిర్మాణం**

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 4: అధునాతన హంగులతో నస్పూర్ మున్సిపాలిటీ కార్యాలయాన్ని నిర్మించబోతున్నట్లు ఎమ్మెల్యే దివాకర్‌రావు తెలిపారు. నస్పూర్‌లోని మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ సమీపంలో గల సర్వే నంబర్ 42లో మున్సిపల్ కార్యాలయ నిర్మాణం కోసం 1.30 ఎకరాల భూమిని కేటాయించారు. బుధవారం ఆయన ఇక్కడ ప్రజాప్రతినిధులతో కలిసి మున్సిపల్ కొత్త ఆఫీస్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయానికి భూమి కేటాయింపు విషయంలో అడ్డంకులు అన్ని తొలగించడం జరిగిందన్నారు. రూ.3 కోట్ల సీడీపీ నిధులతో మున్సిపల్ భవన నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, బెడికె లక్ష్మి, బండి పద్మ, పూదరి కుమార్, జబీన్‌హైమద్, మర్రి మొగిలి, బొతు లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు నాసర్, కమిషనర్ తన్నీరు రమేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మెరుగు పవన్, మాజీ సర్పంచ్ రాచకొండ గోపాల్‌రావు, టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు డీకొండ అన్నయ్య, నాయకులు పంబాల ఎర్రయ్య, కొయ్యల కొమురయ్య, జాబ్రిగౌస్, జాడి భానుచందర్, దగ్గుల మధు, కాటం రాజు, రఫిక్‌ఖాన్, అడ్లకొండ రవి, చెల్ల విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

లక్షెట్టిపేట, అక్టోబర్ 4: లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని 6వ వార్డుకు చెందిన 20 మంది యువకులు బుధవారం కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు చాతరాజు రాజన్న, సురేశ్ నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు పాదం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**రానున్న ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి**

దండేపల్లి, అక్టోబర్ 4: రానున్న ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కోరారు. దండేపల్లి మండలంలోని మాకులపేట జీపీకి చెందిన సుమారు 30 మంది గోపతి సత్యనారాయణ, మొడితె నర్సయ్య, జైనేని లచ్చయ్య, ఎల్లయ్య, రాజేందర్, సుధాకర్, కిష్టయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని అన్నారు. అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న కేసీఆర్‌నే మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ అత్తె రాజవ్వ-రామయ్య, పర్శినేని రాజగోపాల్ పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

దండేపల్లి : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే

## విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్

కేజీబీవీ పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్ రావు

హాజీపూర్, అక్టోబర్ 5 : విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని ఎమ్మెల్యే దివాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని కర్ణమామిడి గ్రామంలో సమగ్ర శిక్ష నిధులు రూ.3.50 కోట్లతో నిర్మించిన కేజీబీవీ పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు నేటి పోటీ ప్రపంచంలో ఇంగ్లిష్ విద్యను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకులాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అంతకు ముందు విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం క్రీడాకారులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ కొట్టె మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గోళ్ల శ్రీనివాస్, దొనబండ సర్పంచ్ జాడి సత్యం, బుద్ధపల్లి సర్పంచ్ అన్నం మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ జాడి వెంకటేశ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు నయీం పాషా, పీఏసీఎస్ చైర్మన్ కొటె సత్తయ్య, ఎంపీడీవో అబ్దుల్ హై, ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రావు, మండల యువత అధ్యక్షుడు దొమ్మటి బాపు, మాజీ వైస్ ఎంపీపీ మందపెల్లి శ్రీనివాస్, సునీల్‌రావు, మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

## రేణికుంట్ల ప్రవీణ్‌ను కలిసిన అత్తి సరోజ

శుభాకాంక్షలు తెలుపుతున్న అత్తి సరోజ

గర్మిళ్ల, అక్టోబర్ 4 : హైదరాబాద్‌లో బుధవారం ప్రమాణస్వీకారం చేసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్‌ను మంచిర్యాల బీఆర్ఎస్ సీనియర్ మహిళా సీనియర్ నాయకురాలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్మల్ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

మంత్రి కేటీఆర్ సభకు తరలివెళ్తున్న మండల బీఆర్ఎస్‌నాయకులు

జన్నారం, అక్టోబర్ 4 : నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సభకు ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో సారి అధికారంలో రావడం ఖాయమని పలువురు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, వైస్ ఎంపీపీ సూతారి వినయ్, జిల్లా రైతు బంధు సమితి డైరెక్టర్ సిటిమల భరత్‌కుమార్, జాడి గంగాధర్, పలువురు నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు.

## చీరల పంపిణీ

లక్షెట్టిపేట, అక్టోబర్ 4: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలు లక్షెట్టిపేట మండలానికి మంజూరైన మొత్తం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరినట్లు ఎమ్మార్వో రాఘవేంద్రరావు బుధవారం తెలిపారు. గ్రామ పంచాయతీలకు పంపుతున్న చీరలను మహిళలు తీసుకోవాలని సూచించారు.